# మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

పాలకొండ-నవభూమి: మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. పట్టణంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణా శిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. నగర పంచాయ తీ కమిషనర్ రత్నరాజు, ఎంపీపీ బొమ్మాళి భాను, కూటమి నాయకులు కర్నేన అప్పలనాయుడు, గంటా సంతోష్, కొరికాన గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు. వీరఘట్టం: వీరఘట్టంలోని కనోసా ఆసుపత్రి ప్రాంగణంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 90 రోజుల ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే జయ కృష్ణ ప్రారంభించారు. ఎంపీడీవో వెంకటరమణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఉదయాన ఉదయ్‌భాస్క ర్, కూటమి నాయకుడు పి.కృష్ణమూర్తినాయుడు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి పాల్గొన్నారు. భామిని: మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక అభివృద్ధి చెంది సమాజంలో గౌరవం దక్కేలా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. భామిని లో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టుమి షన్ శిక్షణను ఆయన గురు వారం ప్రారంభించారు. ఘనసరలో వ్యవసాయ అధికారి సింహాచ లం ఆధ్వర్యంలో వ్యవ సాయ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. 50 శాతం రాయితీపై వీటిని అందించారు. టీడీపీ నాయకులు బి.రామినాయుడు, ఎం.జగదీశ్వరరావు, భూపతి ఆనందరావు, ఏ.కేశవ, రాజేష్, పి.నాగేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.



## కొత్తగూడెం అంగన్వాడి కేంద్రంలో కిషోర్ బాలికలకు శిక్షణ తరగతులు





దెందులూరు మే 16 నవభూమి :సరైన పౌష్టికాహారం అందక ఇబ్బంది పడుతున్న వారికి సైతం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు కిషోర్ బాలికలకు సైతం మంచి పౌష్టికాహారాన్ని అందించాలని ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాల్లో పాలు గుడ్డు పౌష్టికాహార సరుకులు అందిస్తున్నామని కొవ్వలి అంగన్వాడి సెక్టర్ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. శుక్రవారంఐసిడిఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల దెందులూరు మండలం పోతునూరు సెక్టార్ లోని కొత్తగూడెం అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ వికాసం వేసవి సెలవుల కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సెషన్ నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి సచివాలయం జి ఎం ఎస్ కే సిహెచ్ శిరీష, సచివాలయం ఆరోగ్య కార్యకర్తలుచాముండేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు ఎన్ ఝాన్సీ రాణి, సిహెచ్ మణి సహాయకులు ధనలక్ష్మి వరలక్ష్మి డిసిపియు యూనిట్ స్టాఫ్ .సునీత, సి హెచ్ మాధవి సెక్టార్ సూపర్వైజర్ కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## 19న సంతాపసభ విజయవంతం చేయండి: కార్యకర్తలకు పిలుపు ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఉప్పలగుప్తం (నవభూమి):ఉప్పలగుప్తం మండలం నంగావరం గ్రామంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు సత్తాల దుర్గారావు మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశం లో ముఖ్యఅతిథిగా జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సవరపు బైరం మూర్తి మాదిగ పాల్గొని ఈనెల 19వ తారీఖున స్వర్గీయ కొండేపూడి శ్యాంబాబు మాదిగ సంతాప సభకు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ కాకినాడ విచ్చేయుచున్నారు గనుక సంతాప సభ కాకినాడ కార్యక్రమానికి ప్రతి మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి వందలాదిగా జనాలు రావాలని బైరం మూర్తి పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఉందుర్తి ప్రకాష్ దిగుమర్తి ప్రసాద్ వంగలపూడి కుమార్ రాజా సత్తాల శ్రీనుబాబు సవరపు నందు వంగలపూడి జాన్ వంగలపూడి ప్రవీణ్ లంక నవీన్ దిగుమర్తి రాజేష్ వంగలపూడి చిన్న కుమార్ వంగలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గారపాటి రామ సీత**

**డైరెక్టర్లుగా మద్దాల దయానంద రాజు, పుసులూరి ప్రసాద్,**

**వైకా సత్యనారాయణ రాజా పలువురు నియామకం**







దెందులూరు మే 16 నవభూమి :దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) గౌరవ చైర్మన్ గా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా పెదపాడు మండలం వేంపాడు (కొక్కిరపాడు) గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మాజీ పెదపాడు జడ్పిటిసి గారపాటి రామ సీత, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ గా దెందులూరు మండలం సోమవరపు పాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సీనియర్ మహిళా నాయకురాలు అల్లు జ్యోతి, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా గాలాయగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దళిత సంఘం నాయకులు మద్దాల దయానంద రాజు, దెందులూరు మండలం సీతంపేట (కొత్తగూడెం) మాజీ ఎంపిటిసి వైకా సత్యనారాయణ (రాజా), చల్లచింతలపూడి శివారు కొత్త కమ్మవారిగూడెం గ్రామానికి చెందిన పుసులూరి బాల వెంకట సత్య వరప్రసాద్ తో పాటు చందు రంగా జవాని, దొర్రాజు భ్రమరాంబ కుమారి, గారపాటి రామకృష్ణ, మత్తే కుసుమ కుమారి, పసుపులేటి భార్గవ కృష్ణ, పెదపూడి వెంకట సుజాత, దారిబోయిన సత్యనారాయణ, షేక్ మౌలాలి, మేచారపు శ్రీనివాస్, తోపాటు పెదవేగి సొసైటీ స్పెషల్ ఆఫీసర్ డైరెక్టర్ గాను లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మరో డైరెక్టర్ గాను ఏలూరు జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి డైరెక్టర్లు గాను పూర్తిస్థాయిలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ని ప్రభుత్వం నియమించింది.

### ఎమ్మెల్యే చింతమనేని ఆదేశాలతో క్షేత్రస్థాయిలో

# బీసీ కార్పొరేషన్ పనిముట్లపై పరిశీలన

◆ క్షేత్రస్థాయిలో బీసీ కార్పొరేషన్ల పనిముట్లపై అధికారులతో కలిసి టీడీపీ నాయకుల విచారణ







దెందులూరు మే 16 నవభూమి :దెందులూరు నియోజకవర్గం లో గత టిడిపి ప్రభుత్వంలో బీసీలకు మంజూరు చేసిన ఆదరణ పనిముట్ల లబ్ధిదారులకు అందించే సమయానికి ప్రభుత్వం మారడంతో బీసీలకు పనిముట్లు అందకుండా జరిగాయని లబ్ధిదారులకు పనిముట్లు అందకుండా వైసీపీ నాయకులు దోచుకున్నారని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆరోపణలు చేస్తూ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో విచారణ ప్రక్రియ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి జరుగుతుంది. ఈ నేపథ్యంలోదెందులూరు మండలంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుగుడం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి హేమ శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు పావులూరి దశరదరామయ్య అధికారులతో కలిసి పెరుగు గూడెం గ్రామంలో విచారణ నిర్వహించారు. మేదినరావుపాలెం గ్రామంలో 2014 నుండి 2019 లో టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదరణ పథకం లో భాగంగా సైకిల్స్, వాషింగ్ మెషిన్ మరియు వివిధ వస్తువులు వెరిఫికేషన్ గురించి మేదినరావుపాలెం నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు గారపాటి రంగయ్య, ఉపాధ్యక్షులు బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు కమిటీ సభ్యులు అధికారులతో కలిసి మండల పార్టీ అధ్యక్షులు విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీస్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. రామారావు గూడెంలో గ్రామపంచాయతీలు దాసరి రాజు, టిడిపి నాయకులు బాలిన కామయ్య, పేరం దాసు, కాలి గోపిరాజు, పలువురు గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోనూ ఆదరణ పనిముట్లు లబ్ధిదారుల వివరాలపై విచారణ నిర్వహించారు.

# సానిగూడెం గ్రామాల్లో విచారణ

◆ బీసీ కార్పొరేషన్ ద్వారా అందించిన పనిముట్లపై ఆరా







దెందులూరు మే 16 నవభూమి :2014వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదరణ పథకం పనిముట్లను మంజూరు చేసి అందిస్తున్న క్రమంలో ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారిపోయిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావడంతో లబ్ధిదారులకు బీసీలకు ఇవ్వాల్సిన సామాగ్రిని పరిముట్లను అందివ్వకుండా వైసిపి నాయకులు అప్పటి శాసనసభ్యులు పనిముట్లను అమ్ముకున్నారంటూ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆరోపించి నిజ నిజాలపై విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ గోపన్నపాలెం గ్రామంలోని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ, ఏనుగు కేబుల్ శీను, చమ్మలమూడి రాము, బొర్రా చందు, బజారు గణేష్ , పూజారి శ్రీనివాసరావు ,పలువురు టిడిపి నాయకులతో గ్రామంలో బీసీలకు ఆదరణ పనిముట్ల అందాయా లేదా అనేదానిపై దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ ఆరా తీశారు. అనంతరం సాని గూడెం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు యలమర్తి శీను బాబు గ్రామ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో బీసీల ఆదరణ పనిముట్లపై దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు విచారణ నిర్వహించారు. చల్ల చింతలపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు మోదుగుమూడి రాంబాబు, పార్టీ నాయకులతో కలిసి అధికారులను సమన్వయం చేసుకుని గ్రామంలో బీసీ కార్పొరేషన్ పనిముట్లు లబ్ధిదారులు లేదా అనేదానిపై విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు. గ్రామ టిడిపి అధ్యక్షులు పావులూరి దశరథరామయ్య. పలువురు నాయకులు ఉన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు జన నీరాజనం

◆ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో స్వాగతం

◆ తపోవనం సర్కిల్లో భారీ గజ మాలలు వేసి అభిమానం చాటుకున్న దగ్గుపాటి





అనంత పురం మే 16 నవభూమి :ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అనంతపురం నగరానికి వచ్చిన నారా లోకేష్ ఘన స్వాగతం లభించింది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తి పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న లోకేష్ కు తపోవనం సర్కిల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి రెండు భారీ గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే వెంట వేలాది మంది కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి లోకేష్ కు స్వాగతం పలికారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. తపోవనం సర్కిల్ జన సంద్రాన్ని తలపించింది. అనంతరం శ్రీనగర్ కాలనీలోని జీఎంఆర్ కాంపౌండ్ లో జరిగిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులు శ్రీ చరిత, రాహుల్ ఆదిత్యలను ఆశీర్వదించారు. ఆ తర్వాత ఇటీవల మరణించిన అనంతపురం టీడీపీ మైనార్టీ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎమ్ జకీవుల్లా కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతపురంలోని వారి నివాసానికి వెళ్లిన మంత్రి ముందుగా జకీవుల్లా చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. జాకీవుల్లా తండ్రి మాజీ ఎంపీ కేఎమ్ సైఫుల్లా ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. జకీవుల్లా పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సైఫుల్లా గారి కుటుంబానికి పార్టీకి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి మంత్రి నారా లోకేష్ తిరుగుపయనమయ్యారు. అనంతపురం నగరంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న అన్ని కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో అభివృద్ధి, రాజకీయ అంశాల గురించి మంత్రి లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో చర్చించారు.

# నిధులు ఖర్చు చేయని పాలకవర్గాన్ని ఏమనాలి?

సాలూరు-నవభూమి :మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసేందుకు రూ.2 కోట్లు నిధులు తెస్తే ఖర్చు చేయ ని పాలకవర్గాన్ని ఏమనాలని, పట్టణ ప్రజలు నడి రోడ్డుపై నిలబెట్టి ప్రశ్నించే రోజు తప్పకుండా వస్తుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువారం సాలూరులోని తన నివాసంలో ఆమె స్థానిక విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిపాలనలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 5 సంవత్సరాలుగా రోడ్లు గుంటలుగానే మిగిలిపో యాయ న్నారు. గత ప్రభుత్వం కాలంలో మున్సిపాలిటీ సమర్ధవంతంగా పనిచేయకపోవడంతో శ్యామలాంబ పండగ కూడా నిర్వహించలేదన్నారు. శానిటైజేషన్ కోసం సరైన సామగ్రిని కూడా మున్సిపాలిటీకి అం దించలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలక వర్గం ఆమోదం తెలపకపోతే కలెక్టర్ నుంచి ప్రత్యేక నిధులు తెప్పించి యుద్ధ ప్రాతిపదికన రోడ్లు మరమ్మతులు చేస్తామని తెలిపారు. ప్రజలకు రెండు పూటలా తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. రెండు వార్డులకు ఒక మున్సిపల్ ట్యాంకు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పట్టణంలో సీసీ కెమెరాలను తన సొంత డబ్బులతో తెప్పించి ఏర్పాటు చేయనున్న ట్టు తెలిపారు. ఈ ఆదివారం అమ్మవారి ఉయ్యాల కంబాల కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని ఆడిం చుకుందామని పిలుపునిచ్చారు. అలాగే సోమవారం అమ్మవారిని గద్దె దగ్గర ఉంచి అక్యానవీధి, అల్లువీధి, యాదవుల వీధి, డబ్బివీధి, మెంటాడ వీధుల నుంచి తోలెళ్ల ఉత్సవం నిర్వహిస్తారని తెలిపారు.

## 18న దెందులూరులో వీర జవాన్లకు ఆర్మీ అధికారులకు నివాళులర్పించే కార్యక్రమం



దెందులూరు మే 16 నవభూమి :దెందులూరు మండలంలో ఉన్నటువంటి 17 గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులకు క్లస్టర్ ఇంచార్జ్ లకు బూత్ ఇంచార్జ్ లకు యూనిట్ ఇంఛార్జ్ లకు మాజీ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్లకు నూతన బ్యాంకు ప్రెసిడెంట్లకు మరియు అన్ని అనుబంధ విభాగాల కార్యకర్తలకి తెలియజేయునది ఏమనగా శ్రీ మన ప్రియతమ నాయకులు శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆదేశానుసారం మొన్న జరిగినటువంటి పహాల్గామ్ ఉగ్రదాడిలో మరణించినటువంటి కుటుంబ సభ్యులకు, ఆర్మీ సిబ్బందికి నివాళులు అర్పిస్తూ మన దెందులూరు ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి హైస్కూల్ వరకు “”హమారా తిరంగ్ జెండా”””” కార్యక్రమాన్ని మరియు ర్యాలీని 18వ తారీకు సాయంత్రం ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మన ప్రియతమ నాయకులు శ్రీ చింతమనేని ప్రభాకర్ విచ్చేయుచున్నారు కావున ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాము మరియు ఈ కార్యక్రమానికి వచ్చేటప్పుడు జాతీయ జెండాను కూడా తమ వెంట తీసుకురావలసిందిగా కోరుతున్నామని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు పిలుపునిచ్చారు.

## డెంగీ జ్వరాలపై అవగాహన పోస్టర్ల విడుదల

**వ్యాధి లక్షణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**




దెందులూరు,మే 16 నవభూమి :డెంగీ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ముద్రించిన బ్యానర్లు,పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి శుక్రవారం ఏలూరు కలెక్టరేట్లో విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ తీవ్ర జ్వరం, కండరాల నొప్పులు,కనుగుడ్ల నొప్పులు డెంగీ లక్షణాలన్నారు.వ్యాధి లక్షణాలపై జిల్లాలోని పిహెచ్‌సిల పరిధిలో అవగాహన,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.దోమతెరలు వాడటం,ఇంటి కిటికీలకు, తలుపులకు జాలీలు బిగించుకోవాలన్నారు.తాగి వదిలేసి కొబ్బరి బొండాలు, పాత టైర్లు,ఖాళీ డబ్బాలు, పనికిరాని వస్తువులలో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.ఎయిర్ కూలర్లు,ఫ్లవర్ వాజ్ లు,పూల కుండీలు నీటిని తరచూ మార్చుకోవాలని అన్నారు. డ్రైనేజీలో ఆయిల్ బాల్స్ వేసుకోవాలని,మలాథియాన్ టెక్నికల్ మందును ఫాగింగు ద్వారా దోమలు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఆర్.మాలిని, డియంవో పి.యస్.యస్. ప్రసాదు,ఏయం వో జె.గోవింద రావు,తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వైకా సత్యనారాయణ (రాజా) నియామకం



దెందులూరు మే 16 నవభూమి :దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా దెందులూరు మండలం కొత్తగూడెం పంచాయతీ వారు సీతంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి వైకా సత్యనా రాయణ (రాజా)ను దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నియ మించారు.ఈ సందర్భంగా దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు.తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వతనేని రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ పరసా వెంకటరావు, తెలుగుదేశం పార్టీ యువ నేత పవన్ కుమార్ బన్నీ, పలువురు టిడిపి నేతలు నూతనంగా దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన వైకా సత్యనారాయణ రాజాను అభినందించారు.

## శ్రీ లక్ష్మీ నగర్‌లో అధ్వానంగా తయారైన రోడ్లు



దెందులూరు మే 16 నవభూమి :ఏలూరు స్థానిక శ్రీ లక్ష్మీ నగర్ లో అధ్వానంగా తయారైన ప్రధాన రహదారి రోడ్ల దుస్థితి ఓ మోస్తారు వాన పడితే బీడీ కాలనీ,లునాని నగర్ బ్యాక్ సైడ్,శ్రీ లక్ష్మీ నగర్ వాటర్ ట్యాంక్ ప్రధాన రోడ్డు వివిధ ప్రాంతాలలో వాన పడితే చెరువును తలపిస్తున్న రోడ్ల దుస్థితి ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ మరియు రోడ్లను మరమ్మత్తులు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.వృద్ధులు మహిళలు ఎంతోమంది రాత్రులు రోడ్ల గుంతలో పడి దెబ్బలు తగిలాయని దీనికి తోడు వీధి కుక్కల బెడద ఎక్కువ ఉందని అవి మనుషులు,స్కూటర్లపై ఫ్యామిలీ తో వెళ్తుండగా కుక్కలు వెంబడించడంతో బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్నామని వాపోయారు.



# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

**ఓర్వకల్లు-నవభూమి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను జయప్రదం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి కోరారు. ఈనెల 17న పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు కల్లూరు అర్బన 20వ వార్డులో సభ నిర్వహించనున్నారు. గురువారం ఓర్వకల్లులోని జీవేశ్వ రస్వామి కల్యాణ మండపంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఆమె, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు సభకు మండలం నుంచి 10వేల మంది దాకా సభకు వచ్చేలా ప్రణా ళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీ నర్ గోవిందరెడ్డి, పాణ్యం వాణిజ్యం విభాగం అధ్యక్షుడు నాగిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సుధాకర్‌రావు, విజ యుడు, శ్రీనివాసులు, ఏసేపు, మహబూబ్ బాషా, అల్లాబాబు, యాసీ న, ఖాజా మియా, చంద్రశేఖరప్ప, శ్రీనివాసులు, శోభన పాల్గొన్నారు.ఎయిర్‌పోర్టులో కలెక్టర్, ఎస్పీ భద్రతా ఏర్పాట్లు పరిశీలన:సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పి.రంజిత బాషా, ఎస్పీ విక్రాంత పాటిల్ గురువారం సాయంత్రం పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా



## అనంతపురం ప్రాంతానికి మరిన్ని రైలు సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలి

**కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్నని కోరిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ**





**అనంతపురం మే 16 నవభూమి :**కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం అనంతపురం రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైల్వే మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై మంత్రి గారితో వివరంగా చర్చించారు. అనంతపురం ప్రాంతానికి మరిన్ని రైలు సర్వీసులు అందుబాటులోకి రావడం, రైల్వే మౌలిక సదుపాయాల ఆధునికీకరణ వంటి అంశాల్లో కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే అభివృద్ధిపై జరిగిన లోతైన చర్చలో, అనంతపురం %–% బెంగళూరు రైల్వే సర్వీసుకు భారత రైల్వే శాఖ ఆమోదం లభించడంలో ముఖ్యపాత్ర పోషించిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న కి అనంతపురం ప్రజల తరఫున ఎంపీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా, ఢిల్లీకి వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురంలో హాల్ట్ కల్పించాలని, అలాగే ధర్మవరం - మచిలీపట్నం రైలుకు రాయచెరువు స్టేషన్లో నిలుపుదల కల్పించాలని మంత్రిని ఎంపీ కోరారు. కేంద్ర మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ డిఆర్‌ఎం, రైల్వే కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో వీధి నాటిక కార్యక్రమం ద్వారా అవగాహన



**దెందులూరు మే 16 నవభూమి :**జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి పర్యవేక్షణలో ఏలూరు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం వారి సమర్పణలో గౌరవ జిల్లా కలెక్టర్ ఉత్తరువుల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మరియు అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్ మరియు లెప్రసి వారి నిర్వహణలో జిల్లాలోని ప్రజలకు హెచ్ఐవి నియంత్రణకు మరియు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఐసిటీసి సెంటర్లు ఏఆర్టి మందులు పిపిటిసి కేంద్రాలు మొబైల్ ఐసిటిసి కేంద్రాలు రక్తదానం హెచ్ఐవి 2017 యాక్ట్ తదితర వ విషయాలపై ఏలూరు కి చెందిన కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారులు వీధి నాటిక కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించి ఉన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సిబ్బంది వైద్య సిబ్బంది స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కూడా పాల్గొని ఉన్నారు. బృంద సభ్యులు ఎం తిరుపతి కుమార్ వి సుబ్బారావు ఎం శ్రీదివ్య వి వాణి వి ప్రసాద్ ఎం కుమార్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సమస్యలను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**రైల్వే స్టేషన్ విఐపి లాంజ్ లో రైల్వే మంత్రి సోమన్నని కలిసిన దగ్గుపాటి**

**రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ**





**అనంతపురం మే 16 నవభూమి :**అనంతపురం రైల్వే స్టేషన్ పరిధిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రైల్వే శాఖ మంత్రి సోమన్న దృష్టికి తీసుకెళ్లారు. పలు కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రితో రైల్వే స్టేషన్ లోని విఐపి లాంజ్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఆధునికరణ, అభివృద్ధి పనుల గురించి చర్చించారు. రైల్వే స్టేషన్లో లిఫ్టులు, ఎక్సలేటర్ల నిర్మాణం గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే వాటి నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల సంఖ్యకు అనుకూలంగా కోచ్ లను పెంచాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలన్నింటిపై రైల్వే మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. ప్రయాణికులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### డెంగ్యూ వ్యాధి నివారణపై

# అవగాహన కార్యక్రమం

**దెందులూరు మే 16 నవభూమి :**ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టుకోగలమని, డెంగ్యూ నిర్మూలన ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఆర్. మాలిని సూచించారు. "జాతీయ డెంగ్యూ దినోత్సవం" సందర్భంగా మాట్లాడుతూ "మూడు పద్ధతులు పాటించండి - దెంగును ఓడించండి " పరిశీలించండి" పరిశు భ్రపరచండి" మూతలు పెట్టండి" ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని డెంగీ వ్యాధి గురించి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్బొ వైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్ ల వల్ల ఈ వ్యాధి వస్తుంది.ఇది మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్టై దోమల కుట్టడం ద్వారా సంక్రమిస్తుంది.ఆడ ఏడిస్ ఈజిప్టై దోమకాటు ద్వారా ఈ వ్యాధి వస్తుంది. ఈ జాతి దోమ పైన నల్లటని, తెల్లని చారలు ఉండుటవలన దీనిని టైగర్ దోమ అనికూడా పిలుస్తారు. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణలో ఉంటాయి. పగటిపూట మాత్రమే కుడతాయి.ఇవి ఎక్కువ దూరం (400 మీటర్లు) ఎగరలేవు. అన్ని రకాల దోమలకంటే ఈ దోమ చాలా బరువైనది.డెంగ్యూ వైరస్‌తో అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుంది. కాబట్టి త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుంది. ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుంది. ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగీ రావచ్చు.వ్యాధి లక్షణాలు :-1) ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి,2) విపరీతమైన కండరాలు,కీళ్ళ నొప్పులు,3) కళ్ళు నొప్పులు, కంటి కదలిక తగ్గటం మరియు నొప్పి,4) ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు,5) చిగుళ్ళ నుండి రక్తస్రావం,6) అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.డెంగీ వ్యాధి మూడు రకాలుగా బయటపడవచ్చు..1)- డెంగీ జ్వరం,2)- డెంగీ హెమరేజ్ జ్వరం,3)- డెంగీ షాక్ సింద్రోమ్‌అంతర్గత కాలము:-డెంగీ వైరస్ అయిన దోమకాటు తరువాత 3 నుండి 14 రోజులలో డెంగీ వ్యాధి రావచ్చు. డెంగీ వైరస్ తో %×అటవష్% అయిన తరువాత సాధారణంగా 80% మందికి దానంతటదే తగ్గిపోతుంది. వీరికి ఎర్రటి దద్దుర్లు వచ్చిన సమయంలో రక్తంలో ప్లేట్ లెట్స్ తగ్గినా సాధారణ స్థితికి చేరుకుంటారు. మిగతా రెండు రకాలలో (డెంగీ హెమరేజ్, డెంగీ షాక్ సింద్రోమ్)రక్తంలో ఈ ప్లేట్ లెట్స్ బాగా తగ్గడం వల్ల వీరికి ఆసుపత్రిలో చికిత్స అవసరం.నిర్ధారణ :-డెంగీ జ్వరం నిర్ధారించడానికి మొదటి వారంలో తో మొదలు అన్ని ప్రభుత్వ, హాస్పిటల్స్ లలో చేస్తారు. రెండవ వారంలో వ్యాధి తీవ్రతను బట్టి ధ్రువీకరణ పరీక్ష "మాక్ ఎలీసా" పరీక్షలు బోధనా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులలో చేస్తారు. ఈ పరీక్షలో ధ్రువీకరించితేనే అది డెంగీగా నిర్ధారణ అవుతుంది.చికిత్స :-డెంగీ వ్యాధి వచ్చిన వారికి



80% సపోర్టివ్ ట్రీట్మెంట్ తో తగ్గిపోతుంది. మిగతా రెండు రకాలు (డెంగీ హెమరేజ్, డెంగీ షాక్ సింద్రోమ్) వచ్చినవారికి ఆసుపత్రిలో ప్లేట్ లెట్లు ఎక్కించవలసి వస్తుంది. గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమాదం ఎక్కువ. కాబట్టి త్వరితగతిన చికిత్స చేయించుకోవాలి.నివారణ చర్యలు :- 1) ఇంటిలోపల మరియు ఇంటి ఆవరణలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా నీళ్ళుకూడా నిల్వ ఉండకూడదు.ఉదాహరణకు పూలకుండీల క్రింద, పెంకులు, కొబ్బరిబోండాలు, రుబ్బురోళ్ళు, పనికిరాని వస్తువులు, పాతటైర్లు, తాగి పడేసిన టీ కప్పులు, సీసాలు, , నీటి ట్యాంకులు, సంప్ లు, కూలర్లు, నీటి గుంటలు మొదలగునవి.2) ఇంటిలో నీరు నిల్వలు ఉన్న పాత్రలపైన మూతలు పెట్టాలి.3) వారానికి ఒకసారి అన్ని నీటి నిల్వలను పారపోసి, పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలి. ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" పాటించాలి.4) నీటి గుంటలు, చెరువులు, బావులు మొదలగు వాటిలో ప్రభుత్వ యంత్రాంగంతో "గంబూషియా" ??చేపలను వేయించుకోవాలి.5) ఇంటిలో లేదా ఆవరణలో మొక్కలు బంతి, పుదీనా మొ"నవి పెంచుకోవాలి.6) ఇళ్ళు మరియు ఆవరణ ప్రతిరోజూ ఉదయం సాయంత్రం శుభ్రపరుచుకోవాలి.7) డెంగీ అని అనుమానం వచ్చిన వెంటనే పట్టణ /ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకోవాలి.8) దోమలు పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.9) దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలి.10) వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలి.11) దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి.12) దోమకాటు ఆరోగ్యానికి చేటు. కనుక సమాజంలో ప్రతి ఒక్కరూ దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. అనంతరం" డెంగ్యూ నిర్మూలన మనందరి బాధ్యతని "," దోమ పుట్ట కాదు దోమ కుట్టరాదు ", "చిన్నకాటు పెద్ద ముప్పు " " ఫ్రై డే -డ్రై డే " మొదలగు నినాదాలతో మేదర వీధిలో మానవహారం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రోహిత్, అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు,డెమో నగరత్నం, ఎంపీఎస్హెచ్ఎన్ఓ జ్యోతి ఎం పి హెచ్ ఈ ఓ రవికుమార్, ప్రసాద్ హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్స్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా

## త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. నేడే తిరంగా యాత్ర

- అందరూ జాతీయ జెండా చేత పట్టుకుని పాల్గొందాం.. విజయవంతం చేద్దాం మన సైనికులకు సంఘీభావం తెలుపుదాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్
- శనివారం ఉదయం 8:00 గంటల నుండి 9:00 గంటల వరకు తిరంగా యాత్ర..

**అనంతపురము, మే 16: నవభూమి :**ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు.1. కార్యక్రమం ఉద్దేశం :- పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి మన భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా, దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన మన సైనికులకు సంఘీభావం తెలపడం కోసం మన అనంతపురములో అందరి సహకారంతో ఈ తిరంగా యాత్ర ను నిర్వహిస్తున్నాము.2.తేదీ, సమయం, స్థలం :- 17-05-2025, శనివారం ఉదయం 8:00 గంటల నుండి 9:00 గంటల వరకు ..మన అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాము.3. ప్రత్యేక ఆహ్వానం :- గౌరవ ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు , ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, మీడియా, అధికారులు, ఉద్యోగులు, టీచర్లు, పోలీసులు, ఎన్ సీ సీ , ఎన్ ఎస్ ఎస్ క్యాడెట్స్ మరియు అన్ని వర్గాల ప్రజలు తిరంగా యాత్రలో పాల్గొని, విజయవంతం చేయాలని, మన సైనికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.4. జాతీయ సమైక్యత మరియు గౌరవం :- ఆపరేషన్ సింధూర్ విజయవంతం సందర్భంగా ఆసేతు హిమాచలం ఉప్పొంగేలా..మన జాతీయ జెండా గౌరవాన్ని మరింత ఇనుమడింపు చేసేలా, మన దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం ప్రతిబింబించేలా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్ర ర్యాలీ ప్రజలలో దేశభక్తిని పెంపొందించడమే కాకుండా మన త్రివిధ దళాల సైనికుల పట్ల మన రుణం తీర్చుకునేలా నిలుస్తుందన్నారు.5. ప్రత్యేక ఏర్పాట్లు : ప్రజల సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే తిరంగా యాత్ర ర్యాలీ రూట్ పొడవునా త్రాగు నీరు, మెడికల్ టీమ్ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. మీడియాకు ఇబ్బంది లేకుండా విజువల్ మీడియా కవరేజీకి వీలుగా ర్యాలీ ముందు ఒక వాహనాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నాము. అదనంగా ర్యాలీ, మీడియా వాహనం ముందు డీజే సౌండ్ తో కూడిన ఒక వాహనాన్ని కూడా ఏర్పాటు చేసి దేశభక్తి గీతాలను ప్లే చేయడం కోసం ఏర్పాటు చేస్తున్నాము.6. తిరంగా యాత్ర ర్యాలీలి ముగింపు పాయింట్ లో మునిసిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న పెద్ద జాతీయ జెండా స్తంభం వద్ద అందరం జాతీయ గీతాలాపనతో తిరంగా యాత్ర ర్యాలీ ముగుస్తుంది. తిరంగా యాత్ర ర్యాలీలో అందరూ స్వచ్ఛందంగా పాల్గొందాం - మన సాయుధ దళాల సైనికులకు సంఘీభావం తెలుపుదాం.. మన ఉమ్మడి జిల్లా మురళి నాయక్ లాంటి అమర జవాన్లకు అశ్రు నివాళులు అర్పిద్దామన్నారు.



## బకాయిలు చెల్లించకుంటే మన్ను తిని బతకాలా..

- మన్నుతింటు ఉపాధి కూలిలు వినూత్న రీతిలో అందోళన
- బిల్లులు చెల్లించే వరకు దశలవారీగా ఆందోళన

**మాడుగుల మే 16 నవభూమి :**చీడికాడ : ఉపాధి హామీ కూలీలకు ఎనిమిది వారాలు భకాయిలు చెల్లించకుంటే మన్ను తిని బ్రతకలానా అంటు శుక్రవారం నాడు మండలం లోని అర్జునగిరి పని ప్రదేశంలో మన్ను తింటూ కూలీలు పెద్ద ఎత్తున ఆందోళన చేసారు.బిల్లు చెల్లించే వరకు దశల వారిగా ఆందోళన చేస్తామని స్పష్టం వారు చేసారు.వీరికి వ్వవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి ఇరవై నుండి ఈరోజు వరకు కూలీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందులో పని చేస్తున్న ఉద్యోగులకు సైతం జీతాలు చెల్లించడం లేదని,దీని పర్యావసానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.ఉపాధి హామీ పథకం అమలు అస్తవ్యస్తంగా మారిందని దుయ్య బట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 లక్షల శ్రామికుల కుటుంబాలకు రూ.900 కోట్ల మేర కూలీ డబ్బులు బకాయి లుండటంతో పేదలు ఆకలితో అల మటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పథకం కింద పని చేసే దాదాపు 15 వేల మంది ఉద్యోగులు సిబ్బంది మూడు నెలలుగా వేతనాలు అందక విలవిలలాడి పోతున్నారని తెలిపారు.గ్రామాల్లో వ్యవసాయ పనులు దొరకని ప్రస్తుత వేసవి రోజుల్లో ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవించే పేదల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పథకం పనుల్లో పనిచేసే కూలీలకు 15 రోజుల లోపే వారి పనికి సంబంధించిన కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని , అయితే రాష్ట్ర వ్యాప్తం గా దాదాపు 27 లక్షల పేద కుటుంబాలకు సంబంధించిన 39 లక్షల మంది పేదలకు రెండు నెలలుగా చేసిన పనులకు కూలీ డబ్బులు చెల్లించ లేదని తెలిపారు. ఇలాగైతే ఎలా బ్రతకలంటూ కూలీలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.మరోవైపు మెటీరియల్ కేటగిరిలో గ్రామాల్లో



సిమెంట్ రోడ్లు, తదితర పనులు చేసిన వారికి రూ.2,500 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని అధికార వర్గాలే పేర్కొన్నాయని తెలిపారు.మరోవైపు ఉపాధి హామీ పథకం కార్యక్రమాల పర్యవేక్షణకు మండల కంప్యూటర్ సెంటర్ల (ఎంసీసీ) లో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏ) పిల్డ్ అసిస్టెంట్లు మొదలు రాష్ట్ర స్థాయి కార్యాలయంలో పనిచేసే దాదాపు ఏడు వేల మంది వివిధ స్థాయిల ఉద్యోగుల వరకు ఫిబ్రవరి నెల నుండి వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదని రెండు రోజులు క్రితం టెక్నికల్ అసిస్టెంట్లుకు ఒక నెల జీతం ఇచ్చారని తెలిపారు.గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పథకం పనులను నిత్యం పర్యవేక్షించే ఫీల్డు అసిస్టెంట్లకు, రాష్ట్ర స్థాయి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం లో పనిచేసే కొన్ని కేటగిరీల ఉద్యోగులు 8 వేల మందికి మార్చి నెల నుంచి వేతనం ఇవ్వలేదన్నారు.మొత్తంగా దాదాపుగా 15 వేల మందికి జీతాలు ఇవ్వకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటి దౌర్భాగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడు లేవని చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని,సమ్మర్ ఎలవెన్సు తట్ట గునపం మంచి నీళ్ళకు డబ్బులు చెల్లించాలని ఫేసిప్పులు టెంట్లు మేడికల్ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మురళి నాయక్ కుటుంబానికి రూ.25 లక్షల చెక్కు అందజేత

**తల్లి జ్యోతిబాయ్‌కి చెక్కు అందజేసిన మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్**

**మురళీ నాయక్ కుటుంబానికి వైసీపీ పార్టీ అండగా ఉంటుంది**




**అనంతపురం బ్యూరో మే 16 నవభూమి :**భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో జరిగిన కాల్పుల్లో మురళి నాయక్ ఈనెల 8 తేదీన మరణించారు. ఈ నేపథ్యంలో ఈనెల 13వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైసిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కళ్ళి తాండా కు వచ్చి వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 25 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని మురళి నాయక్ కుటుంబానికి వైసిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ శుక్రవారం కల్లీ తాండకు వెళ్లి మురళి నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్ లకు 25 లక్షల చెక్కును అందజేశారు. వైసిపి పార్టీ మురళి నాయక్ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యథావిధిగా నగరంలో తిరంగా ర్యాలీ

**మంత్రి నారా లోకేష్ హాజరు కావడం లేదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంత పురం మే 16 నవభూమి :**ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం నగరంలో తిరంగా ర్యాలీ యథావిధిగా నిర్వహిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొనాల్సి ఉంది. అయితే ఆయనకు ప్రధాని అపాయింట్మెంట్ ఖరారు కావడంతో తన పర్యటనను ముగించుకుని ఢిల్లీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో తిరంగా ర్యాలీతో పాటు జేఎన్టీయూ స్నాతకోత్సవానికి హాజరు కాలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అయితే శనివారం ఉదయం 7.30నిమిషాలకు యథావిధిగా ర్యాలీ ఉంటుందన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుండి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు జరగనుందన్నారు. దేశ సమైక్యతను అలాగే ఆర్మీకి మన మద్దతు తెలిపే విధంగా ఈ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన దేశ బలాన్ని చాటి చెప్పిన సైనికులకు మనం అండగా ఉండే విధంగా తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## జై జవాన్ - జయహొ భారత్

**ఏలూరులో తిరంగా యాత్ర**






**దెందులూరు మే 16 నవభూమి :**ఏలూరు స్థానిక రామకోటి ప్రాంగణం నుండి శుక్రవారం నాడు సాయంత్రం ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)వారి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా సంఘీభావంగా భారీ తిరంగయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఉగ్రవాదులకు, పాకిస్తాన్‌కు ఆపరేషన్ సింధూర ద్వారా గుణపాఠం చెప్పిన భారత త్రివిధ దళాలకు,ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి సంఘీభావంగా ఏలూరులో భారీ తిరంగా యాత్ర చేపట్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు స్టేడియం మార్నింగ్ వాకర్ అసోసియేషన్ సభ్యులు గౌరవ అధ్యక్షులు అక్బర్,వాకర్ అధ్యక్షులు పెద్దపాటి నాగ విగ్నేశ్వర రావు,సెక్రెటరీ కొమ్మనాగరాజు,మహిళా ప్రెసిడెంట్ మేరీ మాణిక్యం,జంపా సూర్యనారాయణ,మేడపల్లి ఏసుబాబు,ఎస్.కె లాల్ సాహెబ్,సోషల్ వర్కర్ గొంతిన రామకృష్ణ ,మరడాని అచ్యుత రావు,లాంగ్ వెంకట్రావు,మాడ కాశి కుమార్ గవ్వ నారాయణరావు, సతీషు,నెరుసు గంగరాజు,బౌరోతు బాలాజీ,బాబుజి అనేకమంది వాకర్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు, నగర పుర ప్రముఖులు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.



# మూడు విడతలు.. ఒకేసారి



**మెళియాపుట్టి-నవభూమి :**ఎ జిల్లాలో చాలామంది వినియోగదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ డబ్బులు జమకాక ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతల ఉచిత సిలిండర్ల డబ్బులను ఒకేసారి.. అదీ ముందుగానే వినియోగదారుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. దీంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో దీపం-2 పథకం ద్వారా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని ప్రకటించింది. ఈ మేరకు గతేడాది నవంబరు 1న ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురంలో ఈ పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు. నవంబరు నుంచి ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు తొలివిడత కింద వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో సిలిండర్ రాయితీ డబ్బులు జమ చేశారు. కాగా.. సాంకేతిక ఇబ్బందుల కారణంగా చాలామంది వినియోగదారుల ఖాతాల్లో తొలివిడత రాయితీ డబ్బులు జమకాలేదు. జిల్లాలో 6,92,825 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. తొలివిడత రాయితీ 4,35,992 మందికి మాత్రమే రూ.33.31 కోట్లు జమయినట్టు అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి 2.30 లక్షల మందికి మాత్రమే రాయితీ అందినట్టు తెలుస్తోంది. మిగిలిన వారంతా రాయితీ డబ్బులు జమకాక నిరాశ చెందుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పొలిట్‌బ్యూరో సభ్యుల సమావేశంలో దీనిపై చర్చించారు. ఇకపై గ్యాస్ వినియోగదారుల జాబితా ప్రకారం ముందుగానే ఏడాదికి సంబంధించి మూడు సిలిండర్ల డబ్బులను ఒకేసారి రూ.2,488 చొప్పున వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని నిర్ణయించారు. ఏప్రిల్ నుంచి జూలై, ఆగస్టు నుంచి నవంబరు, డిసెంబరు నుంచి మార్చి వరకు మూడు విడతలుగా విభజించి ఉచితంగా సిలిండర్లు ఇవ్వనున్నారు.

## మాజీ మంత్రి పల్లె నివాసానికి గంటా

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ,ఆయన తనయుడు రవితేజ,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కుటుంబ సభ్యులు





**అనంతపురం మే 16 నవభూమి :**కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె వివాహానికి అనంతపురం కు విచ్చేసిన మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస్ రావు ,అయన కుమారుడు గంటా రవితేజ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేశారు. వారికి పల్లె కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. పల్లె నివాసంలో గంటా శ్రీనివాసరావు,అయన కుమారుడు గంటా రవితేజ ఆతిత్యం స్వీకరించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో గంటా శ్రీనివాసరావు కు ముందు నుంచి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తన నివాసానికి విచ్చేసిన మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,అయన కుమారుడు రవితేజ కు పల్లె కుటుంబ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు.పల్లె నివాసంలో టీ ఆతిథ్యాన్ని స్వీకరించారు. అదే విధంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వారి సతీమణి ఉమా కుటుంబ సభ్యులు పల్లెనివాసానికి విచ్చేశారు.అనంతరం కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే ఆమెలేని సురేంద్రబాబు కుమార్తె శ్రీ చరికా రాహుల్ ఆదిత్య వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లి వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు,కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కు ఘన స్వాగతం పలికారు.

## జకీవుల్లా కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి లోకేష్

### కుటుంబానికి అండగా ఉంటానని భరోసా



**అనంతపురం మే 16 నవభూమి :**ఇటీవల మరణించిన అనంతపురం టీడీపీ మైనార్టీ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎమ్ జకీవుల్లా కుటుంబ సభ్యులను విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. అనంతపురంలోని వారి నివాసంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి మంత్రి రామ్మోహన్ నాయుడు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జకీవుల్లా చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం జకీవుల్లా తండ్రి గారైన మాజీ ఎంపీ కేఎమ్ సైపుల్లా, జకీవుల్లా కుమారుడు కేఎమ్ అర్షదుల్లా, దివంగత జకీవుల్లా సోదరుడి కుమారుడు కేఎమ్ అర్ఫతుల్లాతో పాటు ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. జకీవుల్లా పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సైపుల్లా కుటుంబానికి పార్టీకి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జకీవుల్లా మృతిపట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



**అనంతపురం మే 16 నవభూమి :**అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీ జీఎంఆర్ కళ్యాణ మండపం లో కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి లు నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లె కుటుంబ సభ్యులు. ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి లు.

## ఆల్ ఇండియా 47వ ర్యాంక్ సాధించిన జ్యోతిర్మయి



**బాపట్ల - నవభూమి :** గత నెల జరిగిన నీట్ పీజీ ఎం డి ఎస్ ప్రవేశ పరీక్షలో బాపట్ల జిల్లా బాపట్ల పట్టణానికి చెందిన పీటా జ్యోతిర్మయి ఆల్ ఇండియా 47వ ర్యాంక్ సాధించి%శీ%ది. ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన జ్యోతిర్మయి ఇంటర్ పరీక్షలలో రాష్ట్ర స్థాయి 2వ ర్యాంక్ సాధించి%శీ%ది.అనంతరం సిబార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ లో బి డి ఎస్ పూర్తి చేసిన డాక్టర్ జ్యోతిర్మయి ఇప్పుడు ఆల్ ఇండియా 47వ ర్యాంక్ సాధించి%శీ%ది.దీనిపట్ల కుటుంబ సభ్యులు బంధువులు అభినందనలు తెలిపారు.

# జిల్లా పోలీస్ శాఖకు డ్రోన్‌ల బహుకరణ

జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల-నవభూమి :**పోలీస్ శాఖలో సాంకేతికతను వినియోగించుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు డ్రోన్లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సులువుగా కట్టడి చేసేందుకు ఉపయోగపడే అత్యాధునిక డ్రోన్ లను దాతలు శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమక్షంలో మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు స్టేషన్ ల పోలీస్ అధికారులకు అందజేసినారు. మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సభ్యులు కలిసి మార్టూరు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ ను బహుకరించారు. దానిని ఎస్పీ చేతుల మీదుగా మార్టూరు సిఐ శేషగిరిరావు అందుకున్నారు. బల్లికురవ మండలానికి చెందిన సూర్య డైరీ ప్రొప్రైటర్ ఇప్పర్ల అంజిరెడ్డి, సంతమాగులూరు మండలానికి చెందిన గడిపర్తి రామకృష్ణ లు బల్లికురవ సంతమాగులూరు స్టేషన్లకు డ్రోన్ లను బహుకరించారు వాటిని ఎస్పీ చేతుల మీదుగా సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు లు అందుకున్నారు. డ్రోన్లను బహుకరించిన దాతలను జిల్లా ఎస్పీ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి పోలీస్ శాఖ నుండి అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత పాత్ర కీలకమన్నారు. పోలీసు శాఖలో డ్రోన్ ల వినియోగం భద్రతా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చిందన్నారు. పోలీసు సిబ్బంది వెళ్లలేని ప్రాంతాల్లోనూ డ్రోన్ ల సాయంతో నిఘా పెట్టడం ద్వారా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి తక్షణం ఆ ప్రదేశాలకు చేరుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రదేశాలను డ్రోన్ ల ద్వారా త్వరగా గుర్తించడం ద్వారా వేగవంతంగా సహాయక చర్యలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించవచ్చునన్నారు. వీఐపీ ల బందోబస్తులలో, తిరునాళ్ళలు, ర్యాలీలు, ఊరేగింపులు జరిగే సమయాలలో డ్రోన్లను వినియోగించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించవచ్చునన్నారు. జిల్లా పోలీస్ శాఖ సాంకేతికను అందిపుచ్చుకొని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహద పడే డ్రోన్ లను దాతలు బహుకరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, మార్టూరు ఇన్స్పెక్టర్ శేషగిరి రావు, సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు, ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, దాతలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



### క్రీడాకారులుకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను

## సద్వినియోగం చేసుకొని జిల్లాకు మంచి పేరు ప్రతిష్టల తేవాలి

ఎమ్మెల్యే ఆనందరావు




**అమలాపురం .మే 16(. నవభూమి ప్రతినిధి ):.**క్రీడాకారులు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో క్రీడా స్ఫూర్తితో ఉన్నత స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు, తీసుకురావాలి .విద్య క్రీడల పట్ల ప్రభుత్వం యువతకు ఎప్పుడు అండగానే ఉంటుంది అని స్థానిక.. శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జి ఎం సి బాలయోగి స్టేడియం నందు వార్షిక వేసవి శిక్షణ శిబిరాలు - 2025 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన సంబంధించిన క్రీడా పరికరాలను జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి అల్లాడి స్వామి నాయుడులు క్రీడాకారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా క్రీడల పట్ల ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తూ యువతకు భరోసాగా నిలుస్తోందని యొక్క అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడా రంగాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. క్రీడాకారులు క్రీడల పట్ల స్ఫూర్తిని సూచించారు ఎస్ యానా%శీ% బీచ్ నందు అంతర్జాతీయ నమూనా కొలతలతో క్రికెట్ స్టేడియం ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ స్టేడియం నిర్మాణాన్ని ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేస్తానన్నారు భవిష్యత్తులో అనేక రకాల ఈవెంట్లను జిల్లాలో నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు ఇటీవల ఎస్ యానం బీచ్ లో మహిళ వాలీబాల్ పోటీలను జాతీయస్థా యిలో నిర్వహించామన్నారు. జిల్లాలో అన్ని క్రీడా అంశాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ జాతీయ స్థాయి క్రీడా కారులను తీర్చిదిద్దేలా ముందుకు వెళతామని తెలిపారు.. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోవార్షిక వేసవి శిక్షణ శిబిరాలు 2025 ఈనెల ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు 8 నుండి 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు 50 చోట్ల శిక్షణ శిబిరాలను వ్యాయామ ఉపాధ్యా యుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతోందన్నారు 19 క్రీడాంశాలలో జిల్లాలో ఆదరణ అవసరమైన క్రీడలకు సంబంధించిన శిబిరాలను నడుస్తున్నాయ న్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఏపై శిక్షణ శిబిరాలను జిల్లాకు మంజూరు చేస్తూ ఒక్కొక్క క్రీడా శిక్షణ శిబిరానికి రూ ఏడు వేలు లను కేటాయించగా వీటిలో క్రీడా పరికరాలు సమకూర్చుటకు రూ ఐదు వేలు, గౌరవ వేతనంగా రూ పదిహేను లు, ఇతర ఖర్చులకు రూ ఐదు వందలు లు కేటాయించారన్నారు. ఈ శిబిరాలను శిక్షకులతో త్రీ మెన్ కమిటీ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. క్రీడాంశాల ద్వారా మానసిక ప్రశాంతత శారీర దారుఢ్యం ఉల్లాసాన్ని పొందడంతో పాటు మంచి క్రీడా స్ఫూర్తితో ప్రపంచ స్థాయిలో రాణించాలని ఆమె పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు .జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు పిఎస్ సురేష్ కుమార్. వ్యాయా మ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారా ?

## మాట తప్పిన ముఖ్యమంత్రిగా మిగిలి పోతారా ?

◆ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్





**చింతూరు నవ భూమి న్యూస్ :**షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియమక చట్టం చేసి మెగా డిఎస్సి 2025లో ప్రకటించిన ఏజెన్సీ పోస్టులను ఈ నోటిఫికేషన్ లో మినహాయించి షెడ్యూల్ ఏరియా కు ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలని,ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేయటం జరుగుతుంది.చింతూరులో జరుగుతున్న ఈ దీక్షలలో జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్,డివిజన్ చైర్మన్ జల్లి.నరేష్ లు పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆదివాసులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారా ? లేక మాట తప్పిన ముఖ్యమంత్రి గా మిగిలిపోతారా అని ప్రశ్నించారు.అలాగే టిఏసి వెంటనే ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు.రెండవ రోజు దీక్ష శిబిరాన్ని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ తిమ్మ.సాయి, వీఆర్వో ముచ్చిక సింగయ్య లు ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇచ్చేవరకు ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ఏ సమస్యకు పరిష్కారమైన ఉద్యమాలతోనే దొరుకుతుందని దిక్షకు తమ పూర్తి మద్దత్తు ఉంటుందని అన్నారు. ఆదివాసి సీనియర్ నాయకులు అడ్వకేట్ ఆత్రం.నవీన్ పాల్గొని మన ఆదివాసి చట్టాలు జీవోలు ఆదివాసుల ఐక్య కార్యచరణ ఐక్య ఉద్యమాలతోనే సాధ్యమవుతుందని 2000 సంవత్సరంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం జీవో నెంబర్ 03 ద్వారా ఐదవ షెడ్యూల్ భూ భాగంలో 100కు 100% స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేశారని, 2020 తర్వాత కొంతమంది స్వార్థపరుల వల్ల ఆ జీవో కొట్టివేయడంతో దిక్కు తోచని స్థితిలో ఆదివాసి సమాజం మిగిలిపోయిందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో కాని అరకు సాక్షిగా సభలో మాట్లాడుతూ జీవోని పునరుద్ధరిస్తానని, అలాగే ఈనెల 13వ తేదీన కొన్ని పత్రికల ద్వారా పూర్తిస్థాయిలో ఏజెన్సీ ప్రాంతాల ఉద్యోగులను వారితోనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చినట్టు ప్రచురితమయ్యాయని ఆ హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అనంతరం జేఏసీ చింతూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐటిడిఏ ఏపిఓ కి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం జేఏసీ డివిజన్ సలహాదారులు ఎఫ్ ఎస్ ఓ తొడం.దేశయ్య,జేఏసీ నాయకులు బొడ్డు.బలరామ్, కాకా సీతారామయ్య, సోడే.అర్జున్, బీరబోయిన.అప్పారావు,శేఖర్, రమేష్,చందు,చక్రి,గంగరాజు, మడివి.శివ కుమార్,అఖిల్, సోయం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల చెరలో మామిడికుదురు బస్టాండ్

◆ బస్టాండ్ ఆక్రమించేసిన షాపులు◆ చేసేది లేక రోడ్డుపైన ఆగి వెళ్తున్న బస్సులు◆ సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు.లి తాగేందుకు నీరు కూర్చేనేందుకు నీడ లేదు.లి దశాబ్దాలగా తీరుమారని మామిడికుదురు బస్టాండ్



**అమలాపురం.మే 17.(నవభూమి ప్రతినిధి)** దశాబ్దాలు తరలిపోతున్న మామిడి కుదురు బస్టాండ్ గతి మారలేదు ఎన్నిసార్లు విన్నవించినా మండల పరిషత్ సమావేశాల్లో ఈ గళం లేవనిత్తిన అధికారుల్లో కదలిక లేదు మామిడికుదురు మండలంలో 18 గ్రామాలకు కేంద్రంగా ఉన్న ఈ బస్టాండ్ లో సౌకర్యాలు లేక ప్రయాణికులు పడే అవస్థలు వర్ణానీతితం ఈ బస్టాండ్కు కేటాయించిన స్థలం ఆక్రమణకు పాలయ్యింది విశాలంగా ఉండే ఈ స్థలాన్ని షాపు లు తో ఆక్రమించి వినియోగిస్తున్నారు బస్టాండ్ కాస్త షాపులు అడ్డాగా మారింది మామిడి కుదురు నుంచి అమలాపురం కాకినాడ రాజోలు భీమవరం పాలకొల్లు నరసాపురం పట్టణాలకు నేషనల్ హైవే జాతీయ రహదారి నుంచే ప్రయాణిస్తారు ఈ మామిడికుదురు గ్రామంలో రెండు కాలేజీలు ఐదు హై స్కూల్స్ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నవి ఆ బస్టాండ్ ఆక్రమణతో కాలేజీ విద్యార్థిని విద్యార్థులు హై స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులు ఇతర గ్రామాల ప్రయాణికులు రోడ్డు ప్రక్కనే నిలబడి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ప్రయాణిస్తున్నారు ఈ బస్టాండ్ లో ఐదు ఆరు బస్సులు ఒకేసారి నిలిచేవి ఈ బస్టాండ్ లో ఇప్పుడు ఒక్క బస్సు కూడా నిలిచేందుకు వీలు లేకుండా ఉంది ఇక్కడి నుంచి ప్రతి రోజు సుమారు 1000 మంది ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారు ఇచ్చట నుంచి భీమవరం నుంచి కత్తిపూడి విశాఖపట్నం వరకుకత్తిపూడి నుంచి. నరసాపురం భీమవరం వరకు ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సులు తిరుగుతుంటాయి ఈ గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని రోజుకు 20 30 బస్సులు సర్వీసులు ఆర్టీసీ వారు తిప్పుతుంటారు కాలేజీ విద్యార్థులు కానీ వృద్ధులు కానీ. కనీసం బస్టాండ్ లో కూర్చోవడానికి వీలు లేకుండా ఉంది. రాత్రి పడితే తాగుబోతులకు అడ్డాగా . నిలుస్తుంది ఈ స్టాండ్ షాపులు తో ఆక్రములకు గురై నా సంబంధిత అధికా,రులు ప్రజాప్రతినిధులు ఈ బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించకపోవడం పై ప్రయాణికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

## గిరిజన ఆదివాసి కుటుంబాలకు జెకెసి ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ




**చింతూరు నవభూమి న్యూస్ :**చింతూరు మండలంలోని పేగ పంచాయతీ లోని కూర లక్ష్మయ్య, కూర ముదిరాజు అనే రెండు ఆదివాసి గిరిజన కుటుంబాలకు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒక్కో ఇంటికి పది సిమెంట్ రేకులు మరియు 10 ఇనుప పైపులను శుక్రవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ అందజేశారు. ఎంతోకాలంగా సరైన ఇల్లు లేకపోవడంతో పూరి గుడిసెలోనే ఉంటూ ఎండకు వానకు రెండు కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయని, కూలి నాలి వ్యవసాయ పనులు చేసుకుని జీవించే గిరిజనులు ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత అడ్డంకిగా మారడంతో జమాల్ ఖాన్ సంప్రదించి తమకు ఇంటి నిర్మాణానికి సహాయపడవలసిందిగా కోరడమైనది. దానికి స్పందించిన జమాల్ ఖాన్ రెండు కుటుంబాలకు సిమెంటు రేకులు ఇనుప పైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రంపచోడవరం నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ రావు, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు ఎం.డి. జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, అనిగి చంద్రయ్య, తుర్రం బాబురావు, ట్రస్ట్ సభ్యులు సయ్యద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కి అరుదైన జ్ఞాపికను అందజేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురం, మే 16 : నవభూమి :**అనంతపురం జిల్లా పర్యటనలో పాల్గొని శుక్రవారం నగరంలోని జేఎన్టీయూ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి హెలిక్యాప్టర్ లో బయలుదేరి వెళ్లిన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అరుదైన జ్ఞాపకం అందజేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున డిస్ట్రిక్ట్ గిఫ్ట్ హ్యాంపర్ ను మంత్రి నారా లోకేష్ కి జిల్లా కలెక్టర్ అందించారు. డిస్ట్రిక్ట్ గిఫ్ట్ హ్యాంపర్ లో అరటి నారతో చేసిన బ్యాగ్, పట్టు శాలువా, తోలుబొమ్మలాట తెలిపే బెడ్ ల్యాంప్, రాయదుర్గంలో తయారుచేసిన స్లింగ్ బ్యాగ్ తో కూడిన గిఫ్ట్ హ్యాంపర్ మంత్రికి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాగ్ గురించిన వివరాలను జిల్లా కలెక్టర్ తో ఆసక్తిగా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

## కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం, మే 16 (నవభూమి)** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని బంగారురెడ్డిపాలెంలో ఐదుగురు నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాషా మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం కూడా అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఛందోలు ఆయుబ్ (ఆర్మీ రిటైర్డ్), బాల (ఛాయిస్ కంపెనీ), షేక్ ఇబ్రహీం, రియాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా సభ్యులు చంద్రబాబుపై దాడికి యత్నం

### నన్ను దాటి దాడి చేయండి అడ్డుకున్న గొట్టిపాటి సంఘటన పై స్పందించిన మంత్రి నారా లోకేష్



**అమరావతి, మే 16:** గత ప్రభుత్వ హయాంలోశాసనసభలో తెదేపా అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు పై ఆనాటి అధికార వైకాపా సభ్యులు దాడికి యత్నించారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా. లోకేష్ ఆరోపించారు. ఈ దాడిని అప్పట్లో తెదేపా ఎమ్మెల్యేగా ఉన్న గొట్టిపాటి రవికుమార్, ఇతర ఎమ్మెల్యేలు తీవ్రంగా అడ్డుకున్నారు. నన్ను దాటి మా అధినేత పై దాడి చేయండి అని ఈనాటి మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారిని నిలువరించారని లోకేష్ శాసనసభలో జరిగిన ఉదంతాన్ని గుర్తు చేశారు.ఈ ఘటన సభలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసినట్టు తెదేపా వర్గాలు పేర్కొన్నాయి. ప్రతిపక్ష నేతపై అధికార పార్టీ ఎమ్మెల్యేలు దాడికి యత్నించడమే గాక, శాసనసభ గౌరవానికి భంగం కలిగించడమని ఆనాడు తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి.



# ఈ-బీట్‌తో నేరాలకు చెక్

**విజయనగరం-నవభూమి:**జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు ఈబీట్ విధానం బాగా ఉపయోగపడుతుందని ఎస్పీ వకుల్‌జిందాల్ అన్నారు. పోలీసు అధికారులతో ఈ బీట్ విధానంపై గురువారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు గస్తీలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే ఈ బీట్ విధానంతో గస్తీ మరింత పటిష్టం అవుతుందని, పోలీసు పహారాను సమర్ధంగా అమలు చేయగలుగుతామన్నారు. స్టేషన్‌లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ముందుగా యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు క్రియేట్ చేస్తామని, స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలను బీట్‌లుగా విభజించి అక్కడున్న సీసీ కెమెరాలకు రాత్రి లేదా పగలు పహారాకు వెళ్లే పోలీసుల యూజర్ ఐడీతో అనుసంధానం చేస్తామన్నారు. ఏటీఎం కేంద్రాలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, బ్యాంకులు, లాకడ్ హౌస్‌లు, హిస్టరీ షీట్ కలిగిన వ్యక్తులు తిరిగే ప్రాంతాలు, షాపింగ్ మాల్స్ వద్ద ఎంత సమయం పహారా, గస్తీ తిరిగారన్న విషయాలు నమోదవుతాయన్నారు. ఈ బీట్ యాప్ పనిచేసే విధానంపై టెక్నీషియన్ హర్ష బందలం జూమ్ ద్వారా అధికారులు, సిబ్బందికి నివృత్తి చేశారు. ఏఎస్పీ సౌమ్యలత, సీఐలు లీలారావు, ఆర్‌వీఆర్‌కె చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు



**బాపట్ల - నవభూమి :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని బంగారురెడ్డిపాలెంలోని 5 గురు నిరు పేద మహిళలకు చీరెలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి,ఛందోలు ఆయుబ్ ( ఆర్మీ రిటైర్డ్) ,బాల ( ఛాయిస్ కంపెనీ) ,షేక్ ఇబ్రహీం, రియాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలచే సాంప్రదాయ తిరుచ్చి పల్లకిసేవ



**అమలాపురం . మే 17.నవభూమి:**అంబేద్కర్ కోనసీమజిల్లాలోని అమలాపురం వద్ద బండారులంక బిళ్ళవారివీధిలో వేంచేసి యున్న శ్రీపద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహిళలచే సాంప్రదాయతిరుచ్చి పల్లకిసేవ అత్యంతవైభవంగా నిర్వహించారు.శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవములలో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన తిరుచ్చి పల్లకిపై స్వామి, అమ్మవార్ల ను ఉంచి పురవీధులలో మంగళ వాయిద్యాలు,భక్తుల గోవింద నామస్మరణలతో 300 మంది మహిళల చే తిరుచ్చి పల్లకిసేవ సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో జరిపారు. దారి పొడవునా భక్తులు స్వామి,అమ్మవార్లకు మంగళ హారతులు సమర్పించారు.. పల్లకి సేవలో అన్నదాన మహిళా సేవ సమితి సభ్యులు ఏక రూప చీరలు ధరించి పాల్గొన్నారు.బండారులంక శ్రీశ్రీనివాస భజన మండలి వారు చేపట్టిన కోలాటం నృత్యాలు విశేషముగా ఆకొట్టుకొన్నాయి.తొలుత ఆలయ అర్చకులు భీరక భీమేశ్వరరావు అర్చకత్వంలో చింతపట్ల కృష్ణ రామమోహనరావు,విజయలక్ష్మి దంపతులచే స్వామి,అమ్మవార్లకు విశేష పూజలు అభిషేకములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ శ్రీనివాసా బాలమిత్ర సంఘ ప్రతినిధులు బల్ల సత్తిరాజు బూడిద సత్యనారాయణ కారుపర్తి మల్లేష్ చింతా హేమ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి ప్రభుత్వ హార్ధిక సహాయం




**బాపట్ల - నవభూమి :** ఆసోదివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో బసివి రెడ్డి పాలెం గ్రామంలో కోకియలమంద రెడ్డి తండ్రి రామిరెడ్డి గేదె పిడుగు పడటం వలన మరణించగా వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం రూ.50 వేల రూపాయలు చెక్కును ఆసోదివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో బసివి రెడ్డి పాలెం గ్రామంలో కోకియలమంద రెడ్డి తండ్రి రామిరెడ్డి గేదె ఒకటి పిడుగు పడటం వలన మరణించగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం రూ.50 వేల రూపాయలు చెక్కును అందజేశారు.

## 18న జెవివి మండల మహాసభ జయప్రదం చేయండి

### జన విజ్ఞాన జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య



**మర్రిపాడు (నవభూమి) :**ఈనెల 18న ఆదివారం జనవిజ్ఞాన వేదిక మండల మహాసభ మండల కేంద్రమైన యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ జి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కె శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి చక్రపాణి హాజరవుతారన్నారు. ఈ మహాసభలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా మండల నూతన కమిటీని కూడా ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని జనవిజ్ఞాన వేదిక సభ్యులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు

### డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ముందస్తుగానే

## దోమల నివారణ చేపట్టాలి:డిఎంఅండ్ హెచ్ ఓదొర





**అమలాపురం .మే16( నవభూమి ప్రతినిధి:** డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ముందస్తుగానే దోమల నివారణ చర్యలు చేపట్టాలి.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దుర్గారావు దొర అన్నారు. మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్స వాన్ని పురస్కరించుకొని డెంగ్యూ వ్యాధి నివారణ ర్యాలీని స్థానిక మున్సిప ల్ కార్యా లయం నుండి గడి యారపు స్తంభం సెంటర్ వరకు డెంగ్యూ నివారణ అంశాల నినాదాలతో అవగాహనరాలి ర్యాలీ నిర్వ హించారు దోమల నియం త్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని ఆరికట్టగలుగు తామన్నారు. దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు డెంగ్యూ వ్యాధి లక్ష ణాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా సంబంధిత అధికారులు విస్తృత ప్రచారం కల్పిం చాలన్నారు. డెంగ్యూ మలేరియా వంటి వ్యా ధులు దోమల ద్వారా సంక్రమిస్తాయని, డెంగ్యూ వ్యాధి దోమ కాటు ద్వారా సంక్రమిస్తుం దని దోమలు వ్యాప్తిచెంద కుండా తగు జాగ్రత్తలు తీసుకోనేలా ప్రజలను చైతన్య వంతు లను చేయాలన్నారు. ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువైన దోమల ద్వారా మలేరియా ఫైలేరియా డెంగీ, చికున్ గున్యా, మెదడు వాపు, వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయ న్నారు. నివాస పరిసరాల ప్రాంతాలలో సాధారణం గా ఆనాఫిలస్, క్యూలెక్స్, తదితర రకాల దోమలు వ్యాప్తి చెందుతాయన్నా రు. డెంగ్యూ వ్యాధిని వ్యాప్తిచేసే ఆడ దోమ ఉదయం, సాయంత్ర వేళల్లో చెమట పట్టే శరీర భాగాలపై కుట్టి రక్తాన్ని పీల్చు కొని నిల్వ ఉన్న నీటి పై గుడ్లను పెట్టి సంతానోత్పత్తి చేసుకొంటా యన్నారు. ప్రజలు ఉద యం సాయంత్రం వేళల్లో కిటికీలను మూసి ఉంచు కోవడం ద్వారా దోమలు ఇంట్లోకి ప్రవేశం చకుండా చూచుకోవాల న్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవా లన్నారు. నిల్వ ఉన్న నీటిలో మాత్రమే డెంగ్యూ దోమలు సంతానోత్పత్తి చేసేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటిలో ఆరుబయట నీటి నిల్వాలు లేకుండా పొడిగా ఉండేలా జాగ్ర త్తలు తీసుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరిక ట్టేందుకు అవకాశాలు ఉంటాయన్నారు.అధిక జ్వరం, తలనొప్పి, కంటి వెనుక భాగంలో నొప్పి, కండరాల నొప్పి, చర్మంపై గుంద్రటి మచ్చలు వంటి లక్షణాలు ఉన్న వారికి వెంటనే డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలన్నారు. డెంగ్యూ పరీక్షలను ప్రైవేట్ ఆసుపత్రులలో కాకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గల ప్రత్యేక ల్యాబ్ ద్వారా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాల న్నారు. పట్టణంలో మురుగు కాలువలు వలన దోమల బెడద ఎక్కువగా ఉంటుందని పట్టణంలో పారిశుధ్య అధికారుల సమన్వయం తో ఎప్పటి కప్పుడు కాలువలను శుభ్రపరచి మురుగునీటి నిల్వలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాల న్నారు. యాంటీ లార్వా ఆపరేషన్ ప్రక్రియను ప్రతి సచివాలయం వరకు అనుసంధానించాల న్నారు. అధికారులు ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులు బాగస్వా మ్యంతో దోమల రహిత పట్టణగా తీర్చిదిద్ది డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు. జూన్, జూలై మాసాలలో వర్షాలు పడే సమయంలో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పూల కుండీలు, ఖాళీ డబ్బాలు, కొబ్బరి డొక్కలు ప్లాస్టిక్ సీసాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకో వాలన్నారు. దోమల నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు జిల్లా మలేరియా అధికారి వెంక టేశ్వరరావుమాట్లాడుతూ దోమ కాటు వల్ల సంక్ర మించే డెంగ్యూ వైరల్ ను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం గా చివరకు ప్రాణాంతక%శీ% గా కూడా మారుతుందని. 4 రకాల డెంగ్యూ వ్యా ధుల కట్టడి చేయడానికి దోమలు పెరగకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించడమే. ఏకైక ఉత్తమ మార్గమని ప్రతి ఒక్కరు గ్రహించాలని అన్నారు తొలిత ఈ కార్యక్ర మంలో రెడ్డి నాగేంద్రమణి ప్రభుత్వ వైద్యాధి కారులు ఎం ఎం మణిదీప్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎన్ వి రామారావు, ఎస్ రాజబాబు , ఫైలేరియా సూపర్వైజర్ ఎస్ సత్య నారాయణ, హెల్త్ విజిటర్ ఏ లక్ష్మి, జిల్లా మలేరియా ఆఫీస్ సిబ్బంది వై ఆదినారా యణ, ఏ ఆర్ ఎల్ నాగరాజు ,రవి ఆశా వర్కర్లు పాల్గొన్నారు

### జాతీయ జెండాలతో ఆపరేషన్ సింధూర్

## విజయోత్సవ ర్యాలీలో తాండ్ర





**బాపట్ల - నవభూమి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు గత రెండు రోజులుగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ కి పిలుపునివ్వడం అందరికీ తెలిసిందే. కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా తరలి రావాలి అని గత రెండు రోజులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున ఇస్తున్న పిలుపుకు అనూహ్య స్పందన తో బాపట్ల పట్టణం మొత్తం మువ్వన్నెల జెండాలతో ఒక సముద్రమే తరలి వచ్చిందా అనేంతగా జన సందోహంతో నిండి పోవటం భారతీయుల దేశ భక్తికి నిదర్శనం అని తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ లు కూడా తిరంగా ర్యాలీ లకు ఆదేశాలు ఇవ్వటం శుభ సూచకం అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి సూచనల మేరకు బాపట్ల శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు కూడా మెండైన దేశ భక్తితో చొరవ తీసుకొని తిరంగా ర్యాలికి పిలుపును ఇస్తూ స్వయంగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ లో పాల్గొనటం వలన బాపట్ల లో జరిగిన తిరంగా ర్యాలికి శోభాయమానంగాను మరియు వన్నె తెచ్చే విధంగానూ జరగటానికి ముఖ్య కారణం అని శాసన సభ్యులు వేగేశన ను కొనియాడారు. బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్ సెంటర్ నుండి జమ్ముల పాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి సర్కిల్ వరకు అతి పెద్ద తిరంగా ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఏర్పాటు చేసిన మానవహారం లో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు చే ఏర్పాటు చేయబడిన అమర సైనికుడు మురళీ నాయక్ చిత్ర పటానికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పూలమాలలు వేసి ఘనమైన నివాళులు జోహార్లు అర్పించారు. బాపట్ల శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ తో పాటు జనసేన ఇన్చార్జి శ్రీమన్నారాయణ కూడా తన అనుచరులతో పాల్గొని తమ దేశ భక్తిని చాటినందుకు వారికి కూడా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ధన్యవాదాలు తెలిపారు. మువ్వన్నెల జెండాలను రెప రెప లాడిస్తూ బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు తన పార్టీ నాయకులతో కలిసి ఉల్లాసంగా ర్యాలీలో మోదీ గారి ఆదేశాలను తూచా తప్పకుండా పాల్గొని సైనికులకు మద్దతు తెలియ జేయటం శుభ పరిణామం తాండ్ర సాంబశివరావు తెలిపారు. సైనికులకు మద్దతు తెలియ జేస్తూ మేము సైతం అంటూ తిరంగా ర్యాలీ లో పాల్గొన్న బాపట్ల జిల్లా ఆర్డీఓ గ్లోరియా, బాపట్ల తెహసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ కు మరియు మున్సిపల్ ఆఫీసు వారి సిబ్బంది కి అందరికి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాజీ సైనికులకు మద్దతు తెలియ జేస్తూ ర్యాలీలో పాల్గొన్న వైసీపీ నాయకులకు, బి ఎస్పీ రాజారావు కు, సమాజ్ వాదీ పార్టీ శ్రీనివాసరావు కు మరియు సిపిఐ పార్టీ ప్రతినిధులకు కూడా మనస్ఫూర్తిగా తాండ్ర ధన్యవాదాలు తెలిపారు. సమాజ సేవలో ను మరియు దేశ భక్తి విషయాల్లోనూ మేము సైతం దేనికైనా సిద్ధం అని తెలియ జేస్తూ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ లో పాల్గొన్న బాపట్ల ప్రెస్ క్లబ్ సభ్యులకు, జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరికీ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. న్యాయవాద వృత్తిలోనే కాకుండా దేశ భక్తిలో కూడా మేము కూడా మీ వెన్నంటే ఉంటాము అని సైనికులకు మాజీ సైనికులకు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న బాపట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులకు కూడా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు తాండ్ర తెలిపారు. తిరంగా ర్యాలికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన బాపట్ల పట్టణ పోలీసు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ కి బాపట్ల ప్రజలు చూపిన ఆదరణ అమోఘం అని, దేశానికి అవసరం వచ్చినప్పుడు కుల మతాలను రాజకీయ పార్టీలను పక్కన బెట్టి ఒక్కటై దేశం కోసం నిలబడతాము అని ఈరోజు బాపట్ల ప్రజలు తెలియ జేసినందుకు ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలియ జేస్తున్నట్లు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులతో పాటు బాపట్ల మాజీ సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయిలకు జీవితఖైదు, జరిమానా



**బాపట్ల - నవభూమి :** చీరాల మండలం వాడరేవు గ్రామంలో 10-10-2023 జరిగిన ఎం సూరిబాబు హత్యకేసులో ముద్దాయిలు పి సింహాద్రి, పి శాంతి, బి దేవిడ్, పి రాజు, పి ఆనంద్, పి సత్తెమ్మ, ఒ మాణిక్యారావు లు ఏడుగురికి ఒంగోలు న్యాయస్థానంలో జడ్జి పూర్ణిమ జీవిత ఖైదు, రూ. 2000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. చీరాల రూరల్ ఈపురుపాలెం ఎస్సై ఏ చంద్రశేఖర్ అందించిన వివరాల మేరకు మృతుడి వద్ద పిక్కి సింహాద్రి మూడు లక్షల రూపాయలు అప్పుగా తీసుకుని తీర్చలేక పోయాడని, ఊరిలో తన భార్యకు మృతుడికి మధ్య అక్రమ సంబంధం ఉన్నదనే అనుమానంతో మృతుడిని అంతమొందించాలని నిర్ణయించుకున్నాడన్నారు. తన కుమార్తెను ఇచ్చి వివాహం చేస్తానని 10-10-2023 రాత్రి మృతుడిని తన ఇంటికి భోజనానికి రమ్మని పిలిచి అప్పటికే అక్కడ ఉన్న మిగిలిన ముద్దాయిలతో కలిసి పైపులు, ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేశారని అన్నారు. మృతుడు ఇంటివద్ద లేకపోవడంతో అతని సోదరి, బంధువులను తీసుకుని సింహాద్రి ఇంటికి వెళ్ళగా మృతుడు ఇక్కడ లేడని ముద్దాయిలు వారిని అడ్డగించారు. అయినప్పటికీ లోపలికి వెళ్ళి చూడగా రక్త గాయాలతో మృతుడు కిందపడి ఉండటం చూసి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఫిర్యాదు స్వీకరించిన అప్పటి సీఐ ఏ మల్లిఖార్జున రావు దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో కేసు విచారణకు రాగా డిఎస్పీ మొహమ్మద్ మోయిన్ పర్యవేక్షణలో సీఐ శేషగిరిరావు, కోర్టు కానిస్టేబుల్ షేక్ కరిముల్లా లు సాక్ష్యులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా కోర్టులో హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె వి రామేశ్వర రెడ్డి వాదనలు వినిపించి సాక్ష్యాధారాలతో నిరూపించారు. దీనితో కేసులో ఉన్న ముద్దాయిలకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ 2000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువడింది. కేసు పరిష్కరించడంలో కృషి చేసిన డీ ఎస్పీ మొహమ్మద్ మొయిన్, సీఐ శేషగిరిరావు, కానిస్టేబుల్ షేక్ కరీముల్లా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె వి రామేశ్వరరెడ్డి లను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు. నేరం చేసిన వారికి న్యాయస్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరిగినట్లు అని ఎస్పీ అన్నారు. ఇటువంటి శిక్షలు పడినప్పుడే నేరస్థులకు భయం ఏర్పడుతుంది అన్నారు.

## కాంట్రాక్టు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**బాపట్ల - నవభూమి :** జిల్లాలోని సమగ్ర బాలల పరిరక్షణ పథకం (ఐసీపీఎస్) పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీసీపీయూ) నందు కాంట్రాక్టు పద్ధతిపై ఖాళీగా ఉన్న పోస్టు పురుషునిని భర్తీ చేయుటకు, ప్రత్యేక దత్తత సంస్థ (ఎస్ఎఏ) నందు కాంట్రాక్టు లేదా పార్ట్ టైం పద్ధతిపై ఖాళీగా ఉన్న పోస్టులు మహిళను భర్తీ చేయుటకు,సఖీ-వన్ స్టాప్ సెంటర్ (ఓఎస్‌సి) నందు కాంట్రాక్టు పద్ధతిపై ఖాళీగా వున్న పోస్టులకు మహిళలను బర్తీ చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అర్హులైన స్థానిక అభ్యర్థుల నుండి ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.సంబంధిత పోస్టులకు సంబంధించి దరఖాస్తు ఫారం, అభ్యర్థుల విద్యార్హత, వయస్సు, పోస్ట్ రిజర్వేషన్లు ధరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని టర్మ్ ఆఫ్ రిఫరెన్సు ప్రకారం పూర్తి చేసి అన్ని ధ్రువ పత్రాల నకళ్ళను జతచేసి పూరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో బాపట్ల అక్బర్‌పేటలోని బాలసదనం జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## పిల్లల బాధ్యత మాది అంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి

**రాజాం-నవభూమి :**కళాశాలల్లో ప్రవేశాల కోసం ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎర వేస్తున్నాయి. అడ్మిషన్ల కోసం పిల్లల తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయి. జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలల నుంచి 19,824 మంది విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణత సాధించారు. అందులో సగానికిపైగా అంటే పది వేల మందినైనా తమ వైపు తిప్పుకోవాలని కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ముందుగా తల్లిదండ్రులను కలిసి తమ కాలేజీలో చేర్పించాలని ఒత్తిడి పెంచుతున్నాయి. ఏప్రిల్ 24న పదో తరగతి ఫలితాలు విడుదల కాగా అంతకంటే ముందు నుంచే అడ్మిషన్ల కోసం గ్రామాల్లోకి వెళ్తున్నారు. తల్లిదండ్రుల వివరాలు, ఫోన్ నంబర్లు తీసుకొని వెంటపడుతున్నారు. మీ పిల్లల భవిష్యత్‌కు మాది భరోసా అంటూ ప్రలోభాలకు గురిచేస్తున్నారు. వెంటనే అడ్మిషన్ తీసుకోకుంటే మీ పిల్లాడు వెనుకబడిపోతాడని.. తరువాత సీట్లు దొరకవని చెబుతుండడంతో ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు వారు చెప్పినట్లు అంగీకరిస్తున్నారు.జిల్లాలో ప్రతి మండలంలో మూడు నుంచి ఐదు వరకూ ప్రైవేటు కాలేజీలు ఉన్నాయి. ఎగువ మధ్యతరగతి వారు కార్పొరేట్ కాలేజీలను ఆశ్రయిస్తున్నారు. సామాన్యులు మాత్రం ప్రైవేటు వైపు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించి జూనియర్ కాలేజీలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు ఉన్నా.. అవగాహన లేక వాటి వైపు చూడడం లేదు. ఇంకోవైపు అక్కడ తగినంతమంది బోధకులు, వసతులు లేక సామాన్యులు కూడా ప్రైవేటు కాలేజీల వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు రంగు రంగుల బ్రోచర్లు చూపి తల్లిదండ్రుల ఆలోచనను మళ్లిస్తున్నాయి. ఉన్నవి లేనివి చూపుతూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. భరోసా ఇస్తుండడంతో తల్లిదండ్రులు నిజమేనని నమ్ముతున్నారు.రకరకాలుగా ఒత్తిడి..ప్రస్తుతం పోటీ ప్రపంచం రోజులివి. ఎక్కడ తమ పిల్లాడు చదువుపరంగా వెనుకబడిపోతాడన్న ఆందోళన సగటు తల్లిదండ్రుల్లో ఉంటోంది. దీనినే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు క్యాష్ చేసుకుంటున్నాయి. ముందుగా ఫోన్లో వేటాడుతున్నారు. మీ పక్కింటి, మీ గ్రామానికి చెందిన విద్యార్థి మా కాలేజీలో చేరాడు అని చెబుతున్నారు. ఇక మీ ఇష్టం అంటూ హెచ్చరిస్తున్నారు. మరికొందరైతే నేరుగా కార్లతో ఒక్కసారిగా ఇంటి వద్దకు వాలిపోతున్నారు.

## పైసలుతోనే పని!

**విజయనగరం-నవభూమి :**ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రెవెన్యూ శాఖ తీరు మారడం లేదు. లంచం ఇవ్వనిదే పని చేయడం లేదు. ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయించేశారు. కిందిస్థాయి సిబ్బంది నుంచి పై స్థాయి అధికారుల వరకు ఇదే యవ్వారం. లంచం అడిగితే అవనీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు ఫిర్యాదు చేస్తారన్న భయం కూడా కనిపించడం లేదు. కేసులకు బెదరడం లేదు. పొరపాటున ఏసీబీకి దొరికితే దురదృష్టమని సరిపెట్టుకుంటున్నారు. డబ్బులు తీసుకోవడం మాత్రం మానడం లేదు. కొంత మంది అధికారులు అడిగినంత ఇస్తేనే పని చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, నేతల సిఫార్సులున్నా ఎంతోకొంత చేతిలో పడితే తప్ప ఫైలును ముందుకు కదపడం లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో అడ్డుఅదుపు లేకుండా దండుకొనే ఒదుకు అలవాటు పడిన రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వం మారినా తీరు మారలేదు. అప్పటి పద్ధతులనే ఇప్పుడూ పాటిస్తున్నారు. మరింత రేటును పెంచేశారు. తహసీల్దార్ కార్యాలయాల్లో ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో పని చేసిన గ్రామ స్థాయి అధికారుల నుంచి మండల స్థాయి అధికారుల వరకు పని చేస్తున్నారు. కేవలం తహసీల్దార్‌లను మాత్రమే మార్చారు. డీటీలు, ఆర్ఐ, వీఆర్ఓలు అత్యధిక శాతం మంది అదే మండలాల్లో పని చేస్తుండడం, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరిస్తుండ డంతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.కేసులు నమోదైనప్పటికీ కొన్నాళ్లకు తిరిగి ఉద్యోగం లభిస్తోంది. అంతవరకు అక్రమంగా సంపాదించిన సొమ్ముతో దర్జాగా బతికేస్తున్నారు.

## చెడువ్యసనాలకు బానిసైన ఓ వ్యక్తి ఆదాయం సరిపడకపోవడంతో స్మగ్లర్‌గా మారాడు

**పలాస-నవభూమి :**చెడువ్యసనాలకు బానిసైన ఓ వ్యక్తి ఆదాయం సరిప దకపోవడంతో స్మగ్లర్‌గా మారాడు. ఈ మేరకు గుణుపూర్-బరంపురం రూట్‌లో ఓ బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న సుజీత్ సూర్జియా మద్యానికి బానిస య్యాడు. ఈనేపథ్యంలో కుటుంబాన్ని పోషణకు ఆదాయం సరిపడకపోవడంతో గంజాయి స్మగ్లరుగా అవతారంఎత్తి పోలీసులకు పట్టుబడ్డాడు.కాశీ బుగ్గ డీఎస్పీ బి.వెంకటఅప్పారావు పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. గంజాయి స్మగ్లర్‌తో పాటు గంజాయిని ప్రవేశపెట్టారు. డీఎస్పీ కథనం మేరకు.. ఒడిశాలోనిగుణుపూర్‌కు చెందిన సుర్జియకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. డ్రైవింగ్ చేస్తూ పొట్టపోషించుకుంటున్న క్రమంలో చెడువ్యసనాలకు బానిపై డబ్బంతా మద్యానికి ఖర్చుచేసేవాడు. ఆయన ఆదాయం సరిపడకపోవడంతో గంజాయి రవాణాద్వారా అదనంగా ఆదాయం సంపాదించవచ్చని భావించా డు. ఈక్రమంలో పర్లాకిమిడికి చెందిన పుస్కో పొరిచాతో పరిచయమయ్యాడు. ఆయన గంజాయి స్మగ్లింగ్ చేసి ఆదాయం సంపాదిస్తున్నాడు. ఇతర రాష్ట్రాలకు కూడా సరకు పంపిస్తున్నాడు. ఆయన ఈవిషయాన్ని సుర్జియకు చెప్పగా గం జాయి స్మగ్లింగ్‌కు అంగీకరించాడు.ఈ క్రమంలో 14 కిలోల గంజాయి ప్యా కెట్లను మహారాష్ట్రలోని పూణేలోఉన్న జ్యోతి చవాన్‌కు అప్పగించాలని, ఇందుకు రూ.20వేలు ఇస్తామని పొరిచా తెలియజేశాడు. దీంతో గంజాయి బ్యాగును పలాస రైల్వే స్టేషన్‌కు తరలించి రైలుమార్గం ద్వారా పూనే వెళ్లడానికి బుధవారంరాత్రి సిద్ధమయ్యాడు. సాధారణ తనిఖీల్లో భాగంగా కాశీబుగ్గ సీఐ పి.సూర్యానారాయణ, బ్యాగులు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డాడు.